నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అన్నమయ్య
పేజీలు 8
ఆదివారం | 16 నవంబర్ 2025





# షరతులు వర్తిస్తాయి

*** పకడ్బందీగా భవన నిర్మాణాల క్రమబద్దీకరణ పథకం**

*** తప్పుడు దరఖాస్తుదారులపై క్రిమినల్ కేసులు**

*** అధికారులు అక్రమాలకు పాల్పడితే సస్పెన్షన్, విచారణ, జైలుశిక్ష**

*** తక్షణ కూల్చివేత జాబితాలో భూకబ్జాలు, రోడ్ల ఆక్రమణలు, జలవనరులపై నిర్మాణాలు**




**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం బుధవారం (నవంబరు 12వ తేదీ) ప్రకటించిన బీపీఎస్ - 2025 క్రమబద్ధీకరణ పథకం అక్రమ నిర్మాణాలు చేసిన అందరికీ అవకాశం ఇచ్చినట్టు కనిపించినా, ఇది నిజానికి చట్టవిరుద్ధంగా కట్టిన భవనాలను కాపాడే మార్గం కాదు. పూర్తిగా నిర్దిష్టమైన షరతులకు లోబడి ఉండే కఠిన ప్రక్రియ. 1985 జనవరి 1 నుండి 2025 ఆగస్టు 31 మధ్యకాలంలో నిర్మించిన అనుమతి లేని భవనాలు మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చు. కానీ ఈ కాలానికి చెందిందన్న ఒక్క కారణంతో ఎవరికీ అర్హత రాదు.

**తప్పుడు దరఖాస్తులపై ఉక్కుపాదం**

మాస్టర్ ప్లాన్‌ను ధ్వంసం చేస్తూ రోడ్డు, పార్కు, ఓపెన్ స్పేస్, నది, వాగు, చెరువు స్థలాలను ఆక్రమించి కట్టిన నిర్మాణాలు, ప్రభుత్వ, దేవాదాయ భూములలో కట్టిన భవనాలు, భూవివాదాలు ఉన్న చోట్ల నిర్మించిన భవనాలు, ఇంకా గ్రీన్ జోన్, కన్సర్వేషన్ జోన్, రక్షిత ప్రాంతాల్లో ఉన్న నిర్మాణాలు ఎట్టి పరిస్థితుల్లోనూ క్రమబద్ధీకరణకు అర్హం కావని ప్రభుత్వం స్పష్టంగా పేర్కొంది. వీటిని రెగ్యులరైజ్ చేయాలని దరఖాస్తు పెట్టడమే తప్పుడు ప్రకటనగా, ప్రభుత్వాన్ని మోసం చేయాలనే ఉద్దేశంగా పరిగణించబడుతుంది. అలాంటి దరఖాస్తు పెట్టిన యజమానిపై నేరపూరిత చర్యలు, భారీ జరిమానాలు, అవసరమైతే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని ప్రభుత్వం హెచ్చరించింది.

**తప్పుడు అధికారులపై క్రిమినల్ కేసులు**

అర్హత లేని భవనాలను రెగ్యులరైజ్ చేయడానికి సహకరించిన ఏ అధికారి అయినా చట్ట ప్రకారం సహ నిందితుడిగా పరిగణించబడతాడు. తప్పుడు ఫైల్ పెట్టిన, తప్పుడు పత్రాలు చూసి వదిలేసిన, “ఓకే” అంటూ సంతకం చేసిన అందరూ శిక్షార్హులే అవుతారు. వారిపై వెంటనే సస్పెన్షన్, డిపార్ట్‌మెంటల్ ఎంక్వయిరీ, అవినీతి నిరోధక చట్టాల కింద క్రిమినల్ కేసులు నమోదు అయ్యే అవకాశం ఉందని ప్రభుత్వం స్పష్టం చేసింది.

**ఎంత పెద్దవాళ్లయినా ఒక్కరోజు కూడా ఆపలేరు**

క్రమబద్ధీకరణ నియమాలకు విరుద్ధంగా ఉన్న భవనాలు గుర్తించబడిన వెంటనే నోటీసు ఇస్తారు. నోటీసు గడువు పూర్తయిన తర్వాత చట్టం అధికారులకు ఇచ్చిన హక్కుల

మిగతా 2లో



## మెరుగైన వైద్యమే ప్రభుత్వ లక్ష్యం

**-రోగుల పట్ల మానవతా దృక్పథం తో మెలగాలి.,**

**-నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు**

**-రాజంపేట ఆసుపత్రి నీ తనిఖీ చేసిన చమర్తి**

**-ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరిగేలా చర్యలు చేపట్టాలి**

**-రాజంపేట టీడీపీ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు**

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్ న్యూస్:** పేదలకు మెరుగైన వైద్యం అందించడమే ప్రధాన లక్ష్యం గా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని,వైద్యం విషయంలో విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని రాజంపేట టీడీపీ ఇంచార్జి చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శనివారం రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రిని చమర్తి ఆకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రిలో అన్ని విభాగాలను పరిశీలించి వైద్యులతో చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని, వైద్యులకు చమర్తి సూచించారు.సిబ్బంది వివరాలు, వైద్యుల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు.ప్రతిరోజు ఓపికి ఎంతమంది వస్తున్నారని అని

మిగతా 2లో

## మా డబ్బు జమ అయ్యేవరకు పోరాడుతాం...!

**-ఫీజు రియంబర్స్మెంట్లో కోత పెట్టిన డబ్బులు వెంటనే జమ చేయాలి**

**-అన్నమాచార్య కళాశాల గేట్ వద్ద విద్యార్థుల ఆందోళన కార్యక్రమం**

**-ప్లేస్మెంట్ పేరిట ఒక విద్యార్థి నుంచి పదివేల రూపాయలు వసూలు చేసిన యజమాన్యం**

**-డబ్బు జమ కాలేదని ఆ వ్యక్తి మా ఉద్యోగి కాదని కాలేజ్ యజమాన్యం జవాబు**

**-విద్యాశాఖ అధికారులు కాలేజీ పై చర్యలు తీసుకోవాలి విద్యార్థుల డిమాండ్**

2 లో





# మా డబ్బు జమ అయ్యేవరకు పోరాడుతాం...!

**రాజంపేట రూరల్,మేజర్ న్యూస్:** బోయినపల్లి అన్నమాచార్య యూనివర్సిటీలో 2021-2025 సంవత్సరంకు చెందిన విద్యార్థుల దగ్గర నుంచి ప్లేస్మెంట్ ఇప్పిస్తామని 900 పైగా విద్యార్థిల దగ్గర నుంచి 15వేల రూపాయలను ప్లేస్మెంట్ ఆఫీసర్ శ్రీనివాసరావు వ్యక్తిగత బ్యాంక్ అకౌంట్కు జమ చేయడం జరిగింది. అయితే కళాశాల యాజమాన్యం అతని దగ్గర నుంచి రెండు సంవత్సరాలు కావస్తున్న డబ్బు అడగకపోవడంతో డబ్బు మొత్తాన్ని తీసుకొని పరారయ్యాడు. అయితే ప్రతి సెమిస్టర్కు ఫీజు కడితేనే హాల్ టికెట్ ఇస్తామని చెప్పడంతో విద్యార్థులు ఫీజు కట్టి హాల్ టికెట్ తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.గత ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మీద డబ్బులను టిడిపి ప్రభుత్వం గత నెల 29న కాలేజ్ అకౌంట్లోకి జమ చేసింది. శ్రీనివాసరావు ప్రతి విద్యార్థి దగ్గర 15000 తీసుకొని పరారవడంతో అతను ఏం చేయలేక ప్రభుత్వం విడుదల చేసిన ఫీజు రింబర్స్మెంట్ డబ్బు 34350 రూపాయలలో 15000 రూపాయలు కోత పెట్టి విద్యార్థుల ఖాతాల్లో జమ చేసింది. ఇది గమనించిన విద్యార్థులు శనివారం కళాశాల గేటు వద్ద భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టారు. యజమాన్యాన్ని మాకు తెలియకుండా కోత పెట్టారని ప్రశ్నించగా మీరు శ్రీనివాసరావుకు ప్లేసెమెంట్ ట్రైనింగ్ కు జమ చేశారు ఆయన మా ఉద్యోగి కాదు అంటూ యాజమాన్యం బకాయించినట్లు విద్యార్థులు తెలిపారు. నోట్ డ్యూ పత్రంలో అన్ని సంతకాలు చేశారు కానీ ఎందుకు ఈ నాటకం అని ప్రశ్నించారు.విద్యార్థి డబ్బులు పూర్తిగా తిరిగి వచ్చేవరకు పోరాడుతామని అన్నారు. దీనిపై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, విద్యాశాఖ అధికారులు వెంటనే విచారణ చేపట్టి తమకు రావలసిన డబ్బును వచ్చేలా చూడాలని విద్యార్థుల కోరారు.

# షరతులు వర్తిస్తాయి

**(మొదటి పేజీ తరువాయి)**ప్రకారం నేరుగా కూల్చివేత జరుగుతుంది. ఎవరు ఎంత ప్రభావశీలురైనా, ఎంత పెద్దవారైనా, ఎలాంటి ఫోన్లు వచ్చినా, సిఫారసులు పెట్టినా, అక్రమ నిర్మాణాల కూల్చివేత ఒక్క రోజుకైనా ఆగదని ప్రభుత్వం గట్టిగా తెలియజేసింది. బీపీఎస్ - 2025 పథకం అనధికారికంగా భవనాలు కట్టుకున్న అర్హులకు ఉపశమనం కలిగించడం కోసమేనని, అక్రమార్కులకు అవకాశం కల్పించడం కాదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# మూర్ఛవ్యాధికి నేడు వెలుగు సంస్థలో ఉచిత వైద్యశిబిరం

## - వెలుగు కార్యదర్శి ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** ఆదివారం మూర్ఛ వ్యాధికి వెలుగు సంస్థలో మెడికల్ క్యాంపు నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని వెలుగు సంస్థ కార్యదర్శి ఎం.ఉదయ్ మోహన్ రెడ్డి తెలిపారు.అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం, అమ్మచెరువుమిట్ట వెలుగు స్వచ్ఛంద సంస్థ నందు క్యాంప్ జరుగుతుందని,ఇందులో విజయవాడ జీబీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ గోపాలం శివన్నారాయణ స్ఫూర్తితో స్వచ్ఛంద సంస్థల సహకారంతో మెడికల్ క్యాంపు నిర్వహించబడుచున్నదని తెలిపారు.వైద్యులు గోపాలం శివన్నారాయణ ప్రతి 2 నెలలకు ఒకసారి 3వ ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు రోగులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.మూర్ఛ వ్యాధితో (ఫిట్స్) ఇబ్బంది పడుతున్న వారు వైద్య శిబిరానికి హాజరై,ఎలాంటి ఫీజు చెల్లించకుండా ఉచితంగా పరీక్ష చేయించుకోవచ్చునన్నారు.ఈ కార్యక్రమానికి సి.జగదీష్ రాయదుర్గం,కొండా రెడ్డి పులివెందుల,నరిసిరెడ్డి కదిరి నుండి హాజరవుతున్నారని చెప్పారు.ఇతర వివరాలకు 77999 96609, 9440556284 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చునని చెప్పారు.







# మెరుగైన వైద్యమే ప్రభుత్వ లక్ష్యం



**(మొదటి పేజీ తరువాయి)**ఆరా తీశారు.అదేవిధంగా వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించే ప్రసక్తే లేదని చమర్తి హెచ్చరించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెరగాలని, డయాలసిస్ సెంటర్, ఆసుపత్రిలో వసతులు బాగా ఉండాలని పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆసుపత్రి వైద్య సిబ్బందికి సూచించారు ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేయడమే లక్ష్యం

**- బీహార్ ఎన్నికల ఫలితాల్లో ఓట్ చోరీ స్పష్టంగా తెలుస్తోంది**

**- తెలంగాణ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయంపై హర్షం**

**- కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె.బాషా**




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** బీహార్ ఎన్నికల ఫలితాల్లో ఓట్ చోరీ దాగుందని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ ఎపి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కె బాషా అన్నారు.శనివారం తన కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ దేశంలో వివిధ రాష్ట్రాల్లో వరుసగా జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని ఫలితాలు వస్తుండటం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు.బీహార్ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ ఓట్ చోరీపై విస్తృతంగా ప్రచారం నిర్వహించడంతో పాటు సాక్ష్యాధారాలతో బయటపెట్టిన విషయాన్ని గుర్తుచేశారు.అలాగే పోలింగ్ ముగిసే చివరి సమయంలో ఓటుశాతం విజయావకాశాలపై తీవ్రంగా ప్రభావితం చేయడం పరిగణలోకి తీసుకోవాలన్నారు. జరుగుతున్న ప్రతి ఎన్నికల్లో ఇదే తరహాలో ఫలితాలు రావడంపైన ప్రజల్లో అనుమానాలు బలపడుతున్నాయని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో ఎన్నికల కమీషనర్ పారదర్శకంగా ఎన్నికలు జరగడానికి ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించడం కోసం బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికల ప్రక్రియను చేపట్టాలని కోరారు.ఇందుకోసం కాంగ్రెస్ పార్టీ రాజీలేని పోరాటం కొనసాగిస్తుందన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ విజయంపై రాష్ట్ర పార్టీ నాయకత్వానికి,ముఖ్యమంత్రికి శుభాకాంక్షలు తెలిపారు.ఎపిలోను 2029 జరిగే ఎన్నికల సమయానికి కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేయడానికి ఇప్పటి నుండి ప్రత్యేక కార్యాచరణతో పార్టీ శ్రేణులను సమయాత్తం చేస్తామన్నారు.

# తిరుమలలో కల్తీ నెయ్యికి కారకులపై చర్యలు తీసుకోవాలి

**- జనసేన పార్టీ సీనియర్ నాయకులు రాయల్ గణి డిమాండ్**



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** హిందువులకు పరమ పవిత్రమైన తిరుమలలో కల్తీనెయ్యికి పాల్పడిన దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని మదనపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు రాయల్ గణి డిమాండ్ చేశారు.శనివారం మదనపల్లి పట్టణంలోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి,అనంతరం విలేకరుల సమావేశంలో కల్తీ నెయ్యి విషయమై మాట్లాడారు.భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని ఎంతో భక్తి శ్రద్ధలతో పూజిస్తారన్నారు.ఇంతటి పవిత్రమైన ఆలయంలో భక్తులు తినే లడ్డులో గత వైసిపి ప్రభుత్వం కల్తీ నెయ్యి సరఫరా చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీసిందన్నారు.రూ. 150 కోట్ల వరకు అవినీతి జరిగిందని ఆరోపించారు.ఇందులో ప్రమేయమున్న ఏ ఒక్కరిని వదలకూడదు అని, అరెస్టు చేసి జైలుకు పంపాలని సూచించారు.కూటమి ప్రభుత్వంలో తిరుమల పవిత్రతను కాపాడుతున్నారని, భక్తులకు కావలసిన అన్ని సౌకర్యాలను కల్పిస్తున్నట్లు చెప్పారు.తిరుమలలో భక్తులకు పెట్టే భోజనాలు, లడ్డు, పరిశుభ్రత అద్భుతంగా ఉన్నాయని గణి కొనియాడారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వెంకటేష్,చక్రి పాల్గొన్నారు.

# బీజేపి ఆధ్వర్యంలో భగవాన్ బిర్సా ముండా జయంతి

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** భారతీయ జనతాపార్టీ కిసాన్ మోర్చా జోనల్ కార్యాలయంలో శనివారం బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు పిల్లస్వామి నాయక్ అధ్యక్షతన భగవాన్ బిర్సా ముండా 151వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పులి రెడ్డి నరేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ బిర్లా ముండా (1875%-%1900) బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన ముండా తిరుగుబాటుకు నాయకత్వం వహించిన గొప్ప ఆదివాసీ నేత మరియు స్వాతంత్ర్య సమరయోధుడన్నారు.ఆదివాసీ హక్కులు,స్వయం పాలన కోసం చేసిన ఆయన పోరాటం,స్థానిక గిరిజన సమాజాలకు ప్రతిఘటన మరియు శక్తివంతతకు ప్రతీకగా నిలిచిందని కొనియాడారు.ఆయన స్మరణార్థం ప్రతి సంవత్సరం నవంబర్ 15న భారత దేశవ్యాప్తంగా జనజాతీయ గౌరవ్ దివస్ జరుపుకుంటున్నామన్నారు. 2024 నవంబర్ 15న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బీహార్‌లోని జమూయి జిల్లాలో భగవాన్ బిర్సా ముండా 150వ జయంత్యుత్సవాలను ప్రారంభించారు.ఈ చారిత్రాత్మక సందర్భాన్ని గుర్తుచేసుకుంటూ ఒక స్మారక నాణెం మరియు పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేశారు.ఆయన భారతీయ ఆదివాసీ వారసత్వం మరియు స్వాతంత్ర్య పోరాటానికి చేసిన సేవలను ప్రముఖంగా తెలియజేస్తూ ఈ సంవత్సరం పాటు జరుపుకునే కార్యక్రమాలు 2025 నవంబర్ 15 వరకు కొనసాగనున్నాయని వారి సేవలను స్మరించుకుని నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నారద రెడ్డి,బిజెపి కిసాన్ మోర్చా రాయలసీమ జోనల్ ఇన్చార్జ్ ఓసూరి కిరణ్ కుమార్,జనసేన చేనేత వికాస విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడపా సురేంద్ర,సామాజిక సేవకురాలు పీట్ల అంజలి,దేరంగుల రమేష్ రాజు,రామ మోహన్ తదితరులు పాల్గొన్నారు.





## నారాయణరెడ్డి కుటుంబ సభ్యుల పరామర్శ

**సంబేపల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాగిరెడ్డి గారి పల్లి గ్రామం బండకాడపల్లిలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన టిడిపి నాయకులు మండిపల్లి నారాయణరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన రాజంపేట తెలుగు యువత కార్యదర్శి పొత్తూరి అశోక చౌదరి, టిడిపి నాయకులు కూనాసి సుబ్బరాజు యాదవ్. శనివారం వారి స్వగ్రామానికి వెళ్లి నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని దేవుని ప్రార్థించారు.వారి కుమారుడైన టిడిపి నాయకులు యువ గళం సిద్ధారెడ్డిని పరామర్శించి ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రెడ్డి శేఖర్ నాయుడు, బిసి నాయకుడు రొడ్డ శంకర్, కిరణ్ రెడ్డి. రామ్మోహన్ రెడ్డి, మోడం హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## భోలా శంకర్ సేవా సమితి అధ్వర్యములో నిత్యవసర సరుకులు



**రైల్వేకోడూరు మేజర్న్యూస్:** రైల్వే కోడూరు భోలా శంకర్ సేవా సమితి అధ్యక్షుడు మందల నాగేంద్ర అధ్వర్యములో నరసరంపేటకు చెందిన మల్లెల సుబ్రహ్మణ్యం నాగమణి ల కుమారుడు మురళీసింహనాధ్ యాదవ్ పుట్టినరోజు సందర్భంగా భోళా శంకర్ సేవా సమితి ద్వార ఎవరైనా నిరుపేదలుఉంటె మావంతు సహాయ సహకారాలు అందిస్తాను.అన్ని ముందుకు వచ్చిన వారికి మాభోలా శంకర్ సేవా సమస్త ద్వార రైల్వే కోడూరు రెడ్వుడ్ పార్క్ వధ వెంకటేశ్వర పురం నకు చెందిన నిరుపేదలైన కుంభ.వెంకటేసు కిడ్ని పేషంట్ మరియు వారి భార్య హ్యాండిక్యాప్ వసంతమ్మలకు వారివంతు నిత్యావసర సరుకులు బియం పంపిని చేసి మానవత్వము చాటు కున వారికి వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియచేస్తూ మురళీసింహనాధ్ యాదవ్ కు భోళా శంకర్ సేవా సమితి అధ్యక్షుడు మరియు సభ్యులు ద్వార జన్మదిన శుభకాంక్షలు తెలియచేస్తు ఈకార్యక్రమములో పాల్గోనవారు ,చెనం శెట్టి రమేష్ బాబు, బైసాని కిరణ్ కుమార్, వాసా బాబు ,పుల్లశెట్టి రాజేశ్వరి, మహంకాళి సుబ్రహ్మణ్యం, యనమల.రట్టయ్య.కొప్పుల.శంకరయ్య ,భూమ్ పల్లి నాగరాజ, తాన్నీరు ఆంజనేయులు,.పెనుకొండ సుబ్బారాయుడు ,శేఖర్, కస్తూరి సుబ్బారావు ,మంధల ప్రశాంత్ ,కంభంపాటి వెంకట్ రమణ, చెనంశెట్టి.పురుషోత్తం,మందల.ప్రమోద్ కుమార్.తధితరులు పాల్గొన్నారు.

## సతీష్ కుమార్ మృతికి కొవ్వొత్తులతో నిరసన తెలిపిన శాలివాహన సభ్యులు



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్:** రైల్వేకోడూరులో నిన్న ట్రైన్ లో ప్రయాణిస్తున్న సతీష్ కుమార్ ను తాడిపత్రి దగ్గర జరిగిన హత్యకు ఎవరు పాల్పడినారు వారిని కఠినంగా శిక్షించాలని నిరసనగా రైల్వే కోడూరు శాలివాహన సంఘం ఆధ్వర్యంలో టోల్ గేట్ అల్లూరి సీతా సీతారామరాజు విగ్రహం వద్ద మరియు మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన తెలియజేసిన రైల్వే కోడూరు శాలివాహన సభ్యులు.







## దేశ ఉజ్వల భవిష్యత్తు బాలబాలికల చేతుల్లోనే ఉంది

**- మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా సతీమణి గుల్నాజ్**

**- ఘనంగా సన్మానించిన చైతన్య సంస్థ నిర్వాహకులు**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** పట్టణంలోని దేవత నగర్ నందు గల చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థను మదనపల్లి శాసనసభ్యులు షాజహాన్ బాషా సతీమణి గుల్నాజ్ సందర్శించి బాలల దినోత్సవ సందర్భంగా పిల్లలతో కలసి కేక్ కట్చేసి స్నాక్స్ పంచిపెట్టారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి బాలలు రేపటి పౌరులుగా ఎదగాలని అందుకు బాగా చదువుకోవాలని సూచించారు.భారత దేశ ఉజ్వల భవిష్యత్తు మీ చేతుల్లో ఉందని తెలిపారు.పిల్లలకు కావాల్సిన ఆట వస్తువులను అందజేస్తానన్నారు.ప్రతి ఒక్కరికి జీవితంలో ఆటలు ఎంతో ముఖ్యమని,ఒక్కొక్కరికి ఒక్కొక్క రకమైన ప్రతిభ ఉంటుందని,మీ ప్రతిభను బయట తీసినప్పుడే మీకు మంచి భవిష్యత్తు ఉంటుందని సూచించారు.

ఎమ్మెల్యే సతీమణితో పాటు వేంపల్లి పంచాయతీ నుండి బైరాగి భారతి నాయుడు,టిడిపి శ్రేణులు హాజరై చైతన్య అనాధ ఆశ్రమంలోని పిల్లలతో మమేకమయ్యారు.అడ్మిన్ డైరెక్టర్ డాక్టర్ జివిఎస్ బాబు,జనరల్ సెక్రెటరీ కవిత రాణిలు మాట్లాడుతూ 2013లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చైతన్య అనాధాశ్రమం కొరకు జాగా ఇచ్చిందని కానీ ఇంతవరకు మాకు ఎంజాయ్ మెంట్ సర్టిఫికెట్ కూడా రాలేదని దానికి రకరకాల కారణాలు ఉన్నాయన్నారు.ఎమ్మెల్యే షాజహాన్ బాషా తమ సంస్థను సందర్శించి బికేపల్లిలో అనాధాశ్రమం స్థాపించే బాధ్యత నాదని హామీ ఇచ్చారని గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో శ్యామలమ్మ,రజిని,మంజునాథలు పాల్గొన్నారు.

## 14 నుంచి దివ్యాంగులకు 'సదరం' స్లాట్ల బుకింగ్ పునఃప్రారంభం : ఎంపీడీవో



**ములకలచెరువు, మేజర్ న్యూస్:** ములకలచెరువు ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంపీడీవో హరి నారాయణ విలేకరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల కోసం 'సదరం' కింద స్లాట్ల బుకింగ్ ఈనెల 14 నుంచి (శుక్రవారం) నుంచి పునఃప్రారంభించనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారని తెలిపారు. సాంకేతిక కారణాలతో గత సెప్టెంబరు నెలాఖరు నుంచి నిలిచిన స్లాటు బుకింగ్ లు శుక్రవారం నుంచి ప్రారంభించి, డిసెంబరు నెలాఖరు వరకు కొనసాగిస్తామని తెలిపారు. ఇప్పటికే నిరీక్షణ జాబితా (వెయిటింగ్ లిస్టు)లో వేచి ఉన్న సుమారు 10 వేల మందికి స్లాటు బుకింగ్ ఖరారులో తొలి ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. ఆ తరువాత కొత్తగా దరఖాస్తు చేసుకునే వారికి స్లాట్లు (తేదీ, సమయం) ఇస్తామని మంత్రి సత్యకుమార్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారని ఎంపీడీఓ అన్నారు. ఇప్పటి వరకు స్లాట్ బుకింగ్కు రూ.40, జారీ చేసిన సర్టిఫికెట్ ముద్రణకు రూ.40 చొప్పున ఫీజులు వసూలు చేసేవారు. దివ్యాంగుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఇకపై ఫీజులు తీసుకోకూడదని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. సదరం ( సాఫ్ట్వేర్ ఫర్ అసెస్మెంట్ అఫ్ దిశబ్లెడ్ ఫర్ ఆక్సిస్ రెహబిలిటేషన్ అండ్ ఎంపవర్మెంట్ – సదరీమ్ ) కింద సామాజిక ఆసుపత్రుల్లో ప్రతి సోమవారం, ప్రాంతీయ, జిల్లా, బోధనాసుపత్రుల్లో ప్రతి మంగళవారం దివ్యాంగులకు వైద్యుల ద్వారా వైకల్య నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని పేర్కొన్నారు. దీని ప్రకారం డిసెంబరు నెలాఖరునాటికి 31,050 మందికి వైకల్య నిర్ధారణ పరీక్షలుచేస్తామని తెలిపారు. ఇంతకుముందు 112 ఆసుపత్రుల్లో పరీక్షలు జరపగా.. ఈ సారి అదనంగా మరో ఆరు ఆసుపత్రులను ఈ జాబితాలో చేరుస్తారని వెల్లడించారు. వైద్యుల అందుబాటుకు అనుగుణంగా అసుపత్రులను ఖరారు చేసినట్లు చెప్పారు. కాళ్లు, చేతుల సమస్యలు (లోకోమోటర్), కంటి చూపు మందగించడం, వినికిడి లోపం, మానసిక వైకల్యం, మందబుద్ధిలోపం కేటగిరిల్లో దరఖాస్తుదారులకు ఉన్న వైకల్య శాతాన్ని అనుసరించి వైద్యులు సర్టిఫికెట్లు జారీ చేస్తారు. వీటికి అనుగుణంగా పింఛన్, ఇతర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హత లభిస్తుందన్నారు.

**అప్పీల్ చేసుకునే వారికి కూడా పరీక్షలు**

గతంలో వైకల్యం తక్కువగా నిర్ధారణ అయిన వారికి అప్పీల్ అవకాశాన్ని కల్పించగా 1,04,000 మంది అప్పీల్ చేసుకున్నారు. వీరిలో ఇప్పటివరకు 19,235 మందికి తిరిగి పరీక్షలు జరిపారు. మిగిలిన వారికి కూడా పరీక్షలు జరుగుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పరీక్షలు ఆయా జిల్లాల కలెక్టర్లు ఎంపిక చేసిన ఆసుపత్రుల్లో ప్రతి బుధ, గురు, శుక్రవారాల్లో జరుగుతాయని సెకండరీ హెల్త్ డైరెక్టర్ (డియస్హెచ్) కె.వి.ఎన్. చక్రధర్ బాబు తెలిపారని. డిసెంబరు నెలాఖరు నాటికి అప్పీల్ చేసుకున్న వారందరికీ పరీక్షలు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు.

**జనవరి నుంచి 1.87 లక్షల మందికి రీ– అసెస్ మెంట్ పరీక్షలు**

పింఛన్ పొందే వారిలో మిగిలిన 1.87 లక్షల మందికి రీ–అసెస్ మెంట్ పరీక్షలు జరపాల్సి ఉందని డియస్హెచ్ చక్రధర్ బాబు తెలిపారని వీరికి జనవరి నుంచి రీ–అసెస్ మెంటు పరీక్షలు జరిపేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎంపీడీఓ పేర్కొన్నారు.

## కిడ్నీ రాకెట్ కేసులో ఆరుగురు నిందితుల అరెస్ట్

**- వివరాలు వెల్లడించిన డి.ఎస్.పి మహేంద్ర**

**మదనపల్లె టౌన్,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో సంచలనం రేకెత్తించిన మదనపల్లె గ్లోబల్ ఆసుపత్రి కేంద్రంగా నడిచిన కిడ్నీ రాకెట్ కేసులో ఆరుగురు నిందితులను శనివారం పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల అరెస్టుకు సంబంధించి మదనపల్లి డి.ఎస్.పి మహేంద్ర మీడియాకు తెలిపిన వివరాలు.అన్నమయ్య జిల్లా,మదనపల్లి పట్టణం ఎస్బిఐ కాలనీ కేంద్రంగా గ్లోబల్ ఆసుపత్రి యజమాని,జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి (డీసిహెచ్ఎస్) డాక్టర్ ఆంజనేయులు ఆధ్వర్యంలో 15 మందితో కూడిన బృందం కిడ్ని రాకెట్ లో ఉన్నట్లు పోలీసులు నిర్ధారించి,వారిలో ఆరుగురిని నిందితులను శనివారం సాయంత్రం అరెస్టు చేశామన్నారు.రాష్ట్రంలోని విశాఖపట్నం, ఆనందపురం మండలం,బొడ్డపాల్యానికి చెందిన సాడి కృష్ణ భార్య యమున (29)ని ఈనెల 9న పథకం ప్రకారం కిడ్నీ రాకెట్ లోని ముఠా సభ్యులు మదనపల్లి గ్లోబల్ ఆసుపత్రికి తీసుకురావడం జరిగిందన్నారు.అదే రోజే పతకం ప్రకారం డాక్టర్ల బృందం సిబ్బందితో కలిసి యమునాతో పాటు మరొకరికి కిడ్నీలను తొలగించి అమర్చడం జరిగిందని చెప్పారు.ఒకరికి సక్సెస్ కాగా యమునా ఆపరేషన్ వికటించి మృతి చెందడం జరిగిందని దర్యాప్తు తేలినట్లు డిఎస్పి మహేంద్ర పేర్కొన్నారు.ఈ కేసులో డాక్టర్ ఆంజనేయులు,ఎ2 బెంగళూరుకు చెందిన ఓ ముద్దాయి అయిన డాక్టర్,అలాగే మదనపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని అపోలో డయాలసిస్ మేనేజర్ బాలరంగడు అలియాస్ బాలు,కదిరి డయాలసిస్ మేనేజర్ మెహరాజ్,కిడ్నీ రాకెట్ లో కీలక పాత్ర పోషించిన విశాఖకు చెందిన పెల్లి పద్మ,కాకర్ల సత్య,యమునా ప్రియుడు సూరిబాబులను అరెస్టు చేయగా,బెంగళూరు చెందిన కిడ్నీ రాకెట్ లో ప్రముఖ పాత్ర పోషించిన డాక్టరుని అరెస్టు చేయాల్సి ఉందని చెప్పారు.ఈ కేసులో మరో ఎనిమిదిమంది నిందితులు ఉన్నారని వారిని కూడా త్వరలోనే పక్క ఆధారాలతో అరెస్టు చేస్తామని పేర్కొన్నారు.



# ధర్మం,దానంతో దేవుని కృప కలుగుతుంది

### నూరుల్లా ట్రస్ట్ అధినేత అబ్దుల్ క్వారీ సుహాన్



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట లోని మలకాటుపల్లి క్రాస్‌లో వెలసిన నూరుల్లా ట్రస్ట్ నందు శనివారం నాడు. నూరుల్లా ట్రస్ట్ అధినేత. అబ్దుల్ క్వారీ సుహాన్ యధావిధిగా పింఛన్ కార్యక్రమం నిర్వహించారు. జనవరి 23 నుంచి 25 వరకు కడప లో దీని ఇజ్తిమా ఇరుగు పొరుగుకు చేతనైన సహాయం చేయాలి మానవత్వాన్ని కలిగి ధర్మాన్ని ఆచరించాలి దానధర్మాలు చేస్తే సంపద మరింత వృద్ధి అవుతుంది. జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ ఛైర్మెన్ డా.క్వారీ అబ్దుల్ సుభాన్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల దీని ఇజ్తిమా సమావేశాలు 2026 జనవరి 23,24, 25వ తేదీలలో కడప నగరం సమీపంలోని కొప్పర్తి లో నిర్వహిస్తున్నట్లు జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ చైర్మన్, ప్రముఖ ఆయుర్వేద వైద్యనిపుణులు డాక్టర్ క్వారీ అబ్దుల్ సుభాన్ తెలిపారు.శనివారం నూరాబాద్ లోని మదరసా జామియా నూరుల్ ఇస్లాంఆవరణలోపేదలకుఆర్థిక సహాయం, ఆయుర్వేద మందులు, పండ్లు,గోధుమ పిండి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ కడప జిల్లాలో నిర్వహిస్తున్న దీని ఇస్తిమాకు జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన అన్ని జిల్లాల నుంచి సుమారు 5 లక్షల మంది తరలి వస్తారని అంచనా ఉందన్నారు. ఇప్పటికే స్థలం చదును చేయడంతో పాటు అవసరమైన ఏర్పాట్లు చురుగ్గా కొనసాగుతున్నాయన్నారు. దైవ మార్గంలో నడిచేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఉభయ తెలుగు రాష్ట్రాల ఇజ్తిమా కు డిల్లీ , హైదరాబాద్ నుంచి మత పెద్దలు వస్తారని తెలిపారు.ప్రతి ఒక్కరు ఇస్తిమాకు రావచ్చని, దైవ సందేశాన్ని వినవచ్చని తెలిపారు. మానవులుమానవత్వంతో జీవించాలని, సృష్టికర్తను ప్రార్థించాలని తెలిపారు. తమ ఇరుగుపొరుగు వారి పట్ల సానుకూల దృక్పథంతో ఉండాలని సూచించారు. దానధర్మాలు ఎక్కువగా చేస్తే సంపద ఏమాత్రం తరిగిపోదని.. దేవుడు అలాంటి వారికి మరింత సంపదను ఇస్తాడన్నారు. అల్లా కృపతో జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ ద్వారా పేదలకు తమ వంతు సహాయ, సహకారాలు అందిస్తున్నామని వివరించారు. ప్రతి ఒక్కరు మానవత్వంతో జీవించాలని,ధర్మ మార్గంలో నడవాలని హితవు పలికారు. సంపాదన లో కొంత భాగం సేవా కార్యక్రమాలకు వెచ్చిస్తే, పేదల ఆకలి తీర్చడంతోపాటు అభాగ్యులను ఆదు కున్న వారము అవుతామని ఆయన వివరించారు. కడపకు చెందిన ముస్లిం ప్రముఖులు అక్బర్ మాట్లాడుతూ ఇస్తిమాలో ముస్లిం మత పెద్దలు బోధించే జీవిత సత్యాలనుతెలుసుకోవాలంటేతప్పనిసరిగా రావాలని కోరారు. ప్రతి ఒక్కరిలోనూ భక్తి భావం పెంపొందాలని అప్పుడే మానవజాతి అంతా సుఖ సంతోషాలతో ఉంటుందన్నారు. మన కడపలో భారీ స్థాయిలోఇస్తిమానిర్వహించడం మనందరికీ ఎంతో గర్వకారణమనితెలిపారు.ఈకార్యక్రమంలో ప్రజలు,దివ్యాంగులు,ఇమామ్‌లు,మౌజన్లు పాల్గొన్నారు.



# సీఎం సహాయనిధి అందించిన బీజేపీ నాయకులు



**పుల్లంపేట,మేజర్‌న్యూస్ :** పుల్లంపేటమండలం అనంతయ్యగారిపల్లి పంచాయతీ రాజుగారిపల్లిలో ఎంపీ దగ్గుపాటి పురంధరేశ్వరి ద్వారా బిజెపి జిల్లా అధ్యక్షుడుసాయిలోకేష్ఆధ్వర్యంలోపుల్లంపేట మండలంలో ఒకరికి, ఓబుల వారిపల్లి మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఇవ్వడం జరిగినది. పుల్లంపేట మండలంలో రాజుగారిపల్లి లో నాగ సుబ్బారెడ్డి 67,275 రూపాయలు, ఓబుళవారిపల్లి మండలం లోని చిన్నంపల్లి పంచాయతీ లింగిరెడ్డిపల్లి గ్రామం శ్రీమతి అయ్యపతి సుబ్బమ్మ కి 43795 రూపాయలు మరియు గద్దలరేవుపల్లి పంచాయతి పండేటి రాజేష్ కుమార్తె యశ్విత కి 40568 రూపాయలు వీరందరికీ జిల్లా అధ్యక్షుడు సాయి లోకేష్ చేతుల మీదుగా చెక్కులు పంపిణీ కార్యక్రమంజరిగినది.ఈకార్యక్రమంలో బిజెపి పుల్లంపేట మండల అధ్యక్షుడు కమలాపురం మనోహర్ రెడ్డి, ఓబులవారిపల్లి మండల అధ్యక్షుడు ముక్కా రూపేష్ రెడ్డి, సీనియర్ నాయకులు కంబాల శ్రీనివాసులు ,నరేంద్ర కుమార్ రాజు,రమణయ్య,శంకరయ్య ,పెంచల్ రెడ్డి ,శాంభవి కిరణ్ ,సింగిల్ విండో మండల చైర్మన్ లక్ష్మీకర్ రెడ్డి సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా పుస్తక ప్రదర్శన

### గ్రంథాలయ అధికారి చంద్రశేఖర్ నాయక్ వెల్లడి

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా కురబలకోట శాఖ గ్రంథాలయం నందు శనివారం పుస్తక ప్రదర్శన నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారి చంద్రశేఖర్ నాయక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమానికి కురబలకోట ఎంపిడిఓ గంగయ్య,ఎంఈఓ ద్వారకనాథ్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయాల్లో అనేక పుస్తకాలు అందుబాటులో ఉంటాయన్నారు.వాటిని చదవడం ద్వారా మేధోసంపత్తిని పెంపొందించుకోవచ్చునన్నారు. విజ్ఞానంపెంచే పుస్తకాలు గ్రంథాలయంలో అనేకం ఉన్నాయని అవి కూడా చదివి విజ్ఞానాన్ని మెరుగు పరచుకోవాలని విద్యార్థులకు సూచించారు.పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ అభ్యర్థులకు వారికి అవసరమయ్యే పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు అనంతరం గ్రంథాల అధికారి బి.చంద్రశేఖర్‌శేఖర్‌నాయక్ మాట్లాడుతూ గ్రంథాలయంలోని పుస్తకాలు సద్వినియోగం చేసుకొని విజ్ఞానంపెంచుకోవాలని,58వగ్రంథా లయ వారోత్సవాలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు ఎం.నాగమణి, విద్యార్థులు,పాఠకులు ఏ.పద్మావతమ్మ పాల్గొన్నారు.



# పి.ఆర్.మనోహర్ సమర్థవంతమైన అధికారి

### – సన్మానించిన కంచి కళ్యాణ్ కుమార్ రెడ్డి,కె.వేణుగోపాల్



**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** పికెఎం – ఉడా సెక్రటరీ పి.ఆర్.మనోహర్ ఓ సమర్థవంతమైన అధికారి అని బి కొత్తకోట ప్రభుత్వాసుపత్రి మాజీ డైరెక్టర్ కంచి కళ్యాణ్ కుమార్ రెడ్డి ప్రశంసించారు.ఇటీవల ఆయనకు పికెఎం – ఉడా సెక్రటరీగా పదోన్నతి లభించింది.ఈ నేపథ్యంలో శనివారం మదనపల్లి పట్టణంలోని పికెఎం – ఉడా కార్యాలయంలో ప్రజాశక్తి బి.కొత్తకోట పాత్రికేయుడు వేణుగోపాల్ తో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కళ్యాణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గతంలో బి.కొత్తకోట నగర పంచాయతీ కమిషనరుగా పి.ఆర్.మనోహర్ పనిచేశారన్నారు.నగర పంచాయతీ అభివృద్ధి,ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు శ్రమించారని అందరి మన్ననలు అమ్ముకున్నారని కొనియాడారు.ఆయన సమర్థతను గుర్తించి ప్రభుత్వం పికేఎం – ఉడా సెక్రటరీగా నియమించిం దన్నారు. అహర్నిశలు ప్రజాశ్రేయస్సుకై పనిచేసే పి.ఆర్.మనోహర్ ఉద్యోగరీత్యా మరింత ఉన్నత స్థితికి ఎదగాలని వారు ఆకాంక్షించారు.

# మిట్స్ యూనివర్శిటీలో దేవోప్స్ సంస్కృతి పద్ధతులపై అతిథి ఉపన్యాసం

### ముఖ్యఅతిథిగా హాజరైన ఐ.టి కన్సల్టెంట్ సత్య పళనిసామి

**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపం లోని (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ నందు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) విభాగము వారు ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్,ఇండియా (ఐఈఐ) వారి ఆధ్వర్యంలో సుస్థిర ఆవిష్కరణ మరియు సహకార (దేవోప్స్) సంస్కృతి మరియు పద్ధతులు అనే అంశంపై అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సత్య పళనిసామి,ఐ.టి కన్సల్టెంట్,ఎన్.టి.టి డేటా పేమెంట్ సర్వీసెస్ ,బెంగళూరు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సత్య పళనిసామి మాట్లాడుతూ డేవ్ ఆప్స్ అనేది సాఫ్ట్‌వేర్ అభివృద్ధిఐటి ఆపరేషన్ల సమన్వయాన్నిపెంచేందుకు,ఉత్పాదకతను మెరుగు పరచడానికి వేగంగా గుణాత్మకమైన సేవలను అందించడానికి ఉపయోగించే సాంకేతిక నిర్మాణ మార్పు అని అన్నారు.ఆధునిక డిజిటల్ ప్రపంచంలో డెవ్‌ఆప్స్ పద్ధతులు సంస్థల ఎదుగుదలకు, మార్పులకు అనుగుణంగా మారడం చాలా అవసరమ న్నారు.బృందాల మధ్య సహ కారాన్ని పెంపొందించి,ప్రక్రియలను క్రమబద్ధీకరి స్తూ సుస్థిరమైన ఆవిష్కరణలకు దారితీస్తాయ న్నారు. డెవ్‌ఆప్స్ టూల్స్,టెక్ దిగ్గజాల నుండి చిన్న స్టార్టప్‌ల వరకు పోటీతత్వాన్ని పొందేందుకు (డేవ్ ఆప్స్)ను స్వీకరించాయని,అమెజాన్,నెట్ ఫ్లిక్స్ మరియు పేస్ బుక్ వంటి ప్రముఖ సంస్థలు తమ సాఫ్ట్‌వేర్ డెలివరీ పైప్‌లైన్‌లను డేవ్ ఆప్స్ ప్రాక్టీస్‌ల చుట్టూ నిర్మించాయి అన్నారు.సీఐ/సీడీ పైప్‌లైన్‌ల అమలు బలమైన డెవ్‌ఆప్స్ సంస్కృతిని నిర్మించడం వంటి అంశాలు విద్యార్థులకు పరిశ్రమల యొక్క తాజా పోకడలు,సాంకేతికతలపై అవగాహన కల్పిస్తాయని,వారి నైపుణ్యాలను మెరుగుపరుస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో విభాగాధిపతి డాక్టర్ ఎస్.కుసుమ,కో–ఆర్డినేటర్స్ కె.పుగజరాసి, డాక్టర్ కె.నిర్మలా దేవి విద్యార్థులు పాల్గొన్నారు.



# మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కలిసిన పద్మప్రియా రెడ్డి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో ఎపి మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డిని రెడ్డి కమ్యూనిటీ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర మహిళా కోఆర్డినేటర్ ఎర్రగుంట్ల పద్మప్రియా రెడ్డి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా రెడ్డి కమ్యూ నిటీ విద్య, ఉపాధి,ఆర్థిక సామాజిక సమస్యలు పేద రెడ్డి కుటుంబాలు ఎదుర్కొంటున్న పరిస్థితులు,మహిళల సాధికారత,యువతకు అవకాశాల ఇబ్బందులు తదితర అంశాలపై చర్చించారు.అదేవిధంగా రెడ్డి కమ్యూనిటీ ఐక్యత,సొసైటీ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు,మహిళల భాగస్వామ్యం, భవిష్యత్తు ప్రణాళికలు వంటి అంశాలపై కూడా పరస్పర చర్చ జరిగింది.ఈ సందర్భంగా వై.యస్‌జగన్మోహన్‌రెడ్డిసానుకూలంగాస్పందించి రెడ్డి కమ్యూనిటీలో మహిళాభివృద్ధికోసం తాము ఎల్లప్పుడూ తోడుగా ఉంటారని తెలిపారు.రెడ్డి కమ్యూనిటీ సర్వతోముకాభివృద్ధి కోసం సొసైటీ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించినట్లు ఎర్రగుంట్ల పద్మప్రియా రెడ్డి స్పష్టం చేశారు.

# పాఠశాలలో ఆధార్ ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు

**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** విద్యార్థుల సౌలభ్యం కోసం పాఠశాలల్లో ఆధార్ ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో వెంకటసుబ్బారెడ్డి తెలిపారు. నవంబర్ 17,20న జిల్లా పరిషత్ హై స్కూల్ సంబేపల్లి నవంబర్ 21,23న జిల్లా పరిషత్ హై స్కూల్ దేవపట్ల నవంబర్ 24,26న జిల్లా పరిషత్ హై స్కూల్ శెట్టిపల్లి నందు ఆధార్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రెండు సంవత్సరాల నుండి ఆరు సంవత్సరాల వారికి కొత్త ఆధార్ కార్డు జారీ చేయుట, రెండున్నర సంవత్సరాల నుండి 15 సంవత్సరాల వారికి వేలిముద్రలు అప్ డేట్ చేయుట, ఆధార్ కార్డు నందు చిరునామా ఫోటో మార్పు చేయుట, ఆధార్ కార్డు నందు ఫోన్ నెంబర్ లింక్ చేయుట తదితర అంశాలు అప్ డేట్ చేస్తున్నట్లు తెలిపారు. మండల విద్యాశాఖ అధికారులు మండలంలోని అన్ని పాఠశాల విద్యార్థులు వారికి అనుకూలంగా ఉన్న పాఠశాలల ఆధార్ సెంటర్లలో ఆధార్ అప్ డేట్ చేసుకొనేలా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తెలియజేయాలన్నారు. సంబేపల్లి, దేవపట్ల, శెట్టిపల్లి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తమకు కేటాయించిన తేదీలలో విద్యార్థులు తప్పక హాజరయ్యేలా చూడాల్సిన బాధ్యత ప్రధానోపాధ్యాయు లదే అన్నారు. ప్రతి విద్యార్థి ఆధార్ ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



# ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు బీర్సా ముండా

జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** ఆదివాసీలహక్కులకోసం పోరాడిన మహ నీయుడు బీర్సా ముండా అని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు కొనియాడారు. శనివారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో ఆదివాసీల్లో తొలి విప్లవ వీరుడైన బీర్సా ముండా జయంతిని పురస్కరించుకొని జన జాతీయ గౌరవ దివస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి బీర్సా ముండా మరియు బాబాసాహెబ్ అంబేద్కర్, సేవాలాల్ మహారాజ్, చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూఅధికారి మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల కోసంపోరాడిన బీర్సా ముండా జయంతి నవంబర్ 15నుజన జాతీయ గౌరవ దివస్ గా జరుపుకోవడం మరియు వారిని స్మరించుకోవడం ఆనందదాయకమన్నారు. ఆదివాసీల్లో విప్లవ భావాలను రగిలించిన తొలి వీరుడు బీర్సాముండా అని కొనియాడారు. ప్రజలు ఎన్నుకున్న రాజ్యాన్ని స్థాపిద్దాం అనే నినాదాలతో ఆదివాసీలను తిరుగుబాటు వైపు నడిపించా లన్నారు. జార?ండ్ ప్రాంతంలో జన్మించిన ఈయనను ముండా తెగకు చెందిన ప్రజలు ఆయన దేవునిగా భావించి భగవాన్ అని పిలిచేవారని, ఆదివాసీల సాగుభూములపై విధిస్తున్న పన్నులకు వ్యతిరేకంగా బ్రిటిష్ వారిపై పోరాడి అమరుడయ్యారని పేర్కొన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని సంతల్ తదితర తెగలవారు తమ హక్కులను సాధించుకున్నారని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీల సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలను మరియు పథకాలను రూపొందించిందని, వీటిని ఆదివాసీ ప్రజలు, విద్యార్థులు ఉపయోగించుకొని మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి తేజస్విని మాట్లాడుతూ బిర్సా ముండా జయంతిని జన జాతీయ గౌరవదివస్‌గాభారతకేంద్ర ప్రభుత్వం గుర్తించిందని, ఈ గుర్తింపు ఆదివాసీలందరూ గర్వించదగ్గ విషయం అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ





ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ కార్యక్రమాలు మరియుపథకాలను ఆదివాసి విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకొని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. ధర్తీ ఆభ జనజాతీయ గౌరవ దివాస్ ధర్తీ ఆభ వేడుకలు అన్నమయ్య జిల్లాలో ఘనంగా నిర్వహించారు. బిర్సాముండా 150 వ జయంతి వేడుకలలో భాగంగా తేది 01-11-2025 నుండి 15-11-2025 వరకు ధర్తీ ఆభ జన జాతీయ గౌరవ దివాస్ వేడుకలు అన్నమయ్య జిల్లా యందు గణంగా జరిగాయి. చెట్ల పెంపకం, పుష్ప నివాళి సంబరాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, క్రీడా కార్యక్రమాలు, సాంప్రదాయ గిరిజననృత్యకార్యక్రమాలునిర్వహించడం జరిగింది. అందులోగెలుపొందినవిద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం జిల్లా రెవెన్యూ అధికారి చేతుల మీదుగా అందజేశారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి తేజస్విని, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, జిల్లాలోని గిరిజన సంక్షేమ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

– గ్రాండ్ మాస్టర్ సునీల్



**రాజంపేట, మేజర్‌న్యూస్:** క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ద్రోణాచార్యమార్షల్ఆర్ట్సుఅకాడమీగ్రాండ్‌మాస్టర్ బి.సునీల్ పేర్కొన్నారు. ద్రోణాచార్య మార్చల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో శనివారం జిఎంసి ప్రాంగణం నందు బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ సునీల్ మాట్లాడుతూ బెల్ట్ గ్రేడింగ్‌లో 19 మంది క్రీడాకారులు పాల్గొన్నారని, వారిలో కూరాకు వెంకట్ వినయ్ కుమార్ రెడ్ బెల్ట్ సాధించగా మిగిలిన 18 మంది వివిధ గ్రేడుల్లో అర్హత సాధించారని తెలిపారు. టైక్వాండో ఒలంపిక్ క్రీడ కావడం చేత విద్యార్థులకు ఉన్నత విద్య, పోటీ పరీక్షలు, ఉద్యోగాలలో క్రీడా కోటాకిందమెరుగైన అవకాశాలు లభిస్తాయని తెలిపారు. తల్లిదండ్రులు కూడా పిల్లల్నిప్రోత్సహించిక్రీడల్లో రాణించేవిధంగాచూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అకాడమీ ఉపాధ్యక్షులు బచోటి భాస్కర్, ప్రధాన కార్యదర్శి చౌడవరం నరసింహ, సంయుక్త కార్యదర్శి మందా శివయ్య, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ఆడపిల్లల చదువు ఇంటికి వెలుగు..

ఐసిడిఎస్ సుజాత



**తంబళ్లపల్లె, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లె కస్తూరిబా బాలికల పాఠశాలలో శనివారంఐసిడిఎస్‌సుజాతఆధ్వర్యంలో భేటీ బచావో బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ సుజాత, సూపర్వైజర్ రమణమ్మ లు మాట్లాడుతూఆడపిల్లలుచదువుఇంటికి వెలుగు ప్రతి ఆడపిల్ల చదువుకోవాలని ఆడపిల్లలకు చదివే జీవితం ఒక ఆడబిడ్డ చదువుకుంటే కుటుంబమంతా విద్యావంతులుఅవుతారనిహితవు పలికారు. బాలికలు చదువుతోపాటు పరిశుభ్రత, గుడ్ టచ్ బాడ్ టచ్ లపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఆడపిల్లలు చదువుతోపాటుచట్టంపైఅవగాహనతోఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

# జ్ఞాన సముపార్జనకు నిలయాలు గ్రంథాలయాలు

– పుస్తక ప్రదర్శనను ప్రారంభించిన ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా



**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** గ్రంథాలయాలు జ్ఞాన సముపార్జనకు నిలయాలని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పేర్కొన్నారు. మదనపల్లి శాఖ గ్రంథాలయం నందు గ్రంథాలయ అధికారిణి ఆర్.వసంతకుమారి ఆధ్వర్యంలో జరుగుతున్న 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా శనివారం ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను ఎమ్మెల్యే ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయంలోని పుస్తకాలు చదువుకొని సమాజంలో గొప్పగా ఎదగాలని సూచించారు. అదే విధంగా నిరుద్యోగులకు పోటీ పరీక్షలు ఉపయోగపడే అనేక పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. వీటిని సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు సాధించాలని సూచించారు. గ్రంథాలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. అదేవిధంగా విద్యార్థులతో ఎమ్మెల్యే సరదాగా ముచ్చటించారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే జహాని గ్రంథాలయ అధికారిణి వసంత కుమారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.మునిగోపాల కృష్ణ,శ్రీవిద్యా వికాస్ జూనియర్ కళాశాల కరెస్పాండెన్,ప్రిన్సిపాల్ శివశంకర్ నాయుడు, సిబ్బంది మరియు కళాశాల విద్యార్థులు,విశ్రాంత ఉపాధ్యాయుడు రెడ్డెప్ప,టిడిపి నాయకులు శ్రీరామ సహదేవ నాయుడు,బీదం గురునాథ్ యాదవ్,బెల్లె రెడ్డి ప్రసాద్,మంచూరు గురు,గ్రంథాలయ సిబ్బంది జయమ్మ తదితరులు పాల్గొన్నారు.



# వశిష్ట సి.బి.ఎస్.ఈ పాఠశాలలో ఘనంగా 21వ క్రీడా దినోత్సవం

– హాజరైన పీకేఎం ఉడా చైర్మన్ డీ.ఆర్.సురేష్ బాబు

**మదనపల్లి రూరల్,మేజర్‌న్యూస్ :** మదనపల్లెపట్టణంలోని వశిష్ట సి.బి.ఎస్.ఈ స్కూల్‌లో శనివారం 21వ స్పోర్ట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పీకేఎం ఉడా చైర్మన్ డీ.ఆర్.సురేష్ బాబు హాజరై విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు క్రీడల్లో సాధించిన ప్రతిభను ఆయనప్రశంసిస్తూ విద్యతో పాటు క్రీడలు కూడా వ్యక్తిత్వ వికాసానికిఎంతోదోహదంచేస్తాయన్నారు. విద్యార్థులు ఆకర్షణీయమైన మార్చ్‌పాస్ట్, యోగా ప్రదర్శనలు,వివిధ క్రీడా ప్రదర్శనలు నిర్వహించి అందరి ప్రశంసలు అందుకున్నారు. విజేతలకుబహుమతులుఅందజేసివారి ప్రతిభను అభినందించారు. వశిష్టస్కూల్‌ప్రాంగణంలోఉత్సాహోల్లాసాలతో సాగిన ఈ క్రీడా దినోత్సవంతల్లిదండ్రులు,అధ్యాపకులు,విద్యార్థులతో కోలాహలంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వశిష్ట ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ డీ.ఆర్.పీవీఆర్ గుప్తా,వైస్ చైర్మన్‌రాజశేఖర్,మేనేజింగ్‌ట్రస్టీయశ్వంత్‌కుమార్,ట్రస్టీస్‌ఎం.ఎన్.ప్రసాద్, మాకంరాజేష్‌ప్రిన్సిపాల్ సంధ్యారాణి,పిఈటిగురుప్రసాద్,విద్యార్థులు పాల్గొన్నారు.



# ఏకగ్రీవంగా పెన్షనర్ల సంఘం ఎన్నిక

**రాజంపేట ,మేజర్‌న్యూస్ :** రాజంపేట పెన్షనర్ల సంఘం ఎన్నిక శనివారం ఎన్జీవో కార్యాలయం నందు ఏకగ్రీవంగా జరిగింది. జిల్లా అధ్యక్షులు బి.వెంకటరమణ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా పిచ్చయ్య, అసోసియేట్ అధ్యక్షులుగా జీ.వి నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎం.వెంకటేశ్వరి, ఎస్.రామాంజనేయులు, వసంతరాయుడు, భాస్కర్ పంతులు, గౌరవాధ్యక్షులుగా కే.డి వరప్రసాద్, కే.కృష్ణయ్య, కార్యదర్శి పి.ఎల్లయ్య, కోశాధికారి జీ.వి చలపతి, కార్యనిర్వాహక కార్యదర్శిగా పి.సుబ్బరామయ్య, కె.నరసింహులు, సుశీలమ్మ, కార్యదర్శులుగా రమణ నాయుడు, జి.యానాదయ్య, వసంత కుమారి, ఎం.నారాయణ, జయ చంద్ర రెడ్డి, ఆర్థిక కమిటీ సభ్యులుగా ఏసన్న, బాబు, కమిటీ



సభ్యులుగా చౌడమ్మ, లక్ష్మీనరసయ్య, సుబ్రహ్మణ్యం లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి పి.చిన్న రెడ్డన్న, జిల్లా అధ్యక్షులు బి.వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి వి.రెడ్డి కుమార్, ఆర్థిక కార్యదర్శి జయ చంద్రారెడ్డి,, తాలూకా అధ్యక్షులు చెంగల్ రెడ్డి పాల్గొన్నారు. ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ డి.ఎ మంజూరు చేసినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. విశ్రాంత ఉద్యోగులకు రావలసిన పి.ఎఫ్, కమ్యూటేషన్, గ్రాటివిటీ, ఎంకష్మెంట్ ఆఫ్ అర్నెల్ లీవ్ సకాలంలో మంజూరు చేయాలని కోరారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని పూల మాలలతో ఘనంగా సన్మానించారు.

## జన్మదిన సందర్భంగా గొప్ప అన్నదాన కార్యక్రమం



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** ఒంటిమిట్ట పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సబ్ ఇన్స్పెక్టర్ ప్రణయ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఒంటిమిట్ట చెరువు కట్టమీద వెలిసిన శ్రీశ్రీశ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో శనివారం నాడు. అయ్యప్ప స్వాములకు, బాటసారులకు, అనాధలకు అభాగ్యుల కోసం గొప్ప అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా అయ్యప్ప స్వాముల గురు స్వామి నిత్యానంద రెడ్డి ఒంటిమిట్ట ఎస్ ఐ ప్రణయ్ కుమార్ రెడ్డికి శాలువా కప్పి అయ్యప్ప స్వాముల తరఫున సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రణయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి శనివారం కట్టమీద వెలసిన శ్రీ శ్రీ శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం నందు దాతలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించాలని, అందరి ఆకలి తీర్చే పుణ్యకార్యాన్ని ప్రతి వారం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు. మరియు బాటసరులు ఎక్కువ సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.



## ఒంటిమిట్ట రామాలయంలో పోటెత్తిన భక్తజనం



**ఒంటిమిట్ట,మేజర్‌న్యూస్ :** భారతదేశంలోనే రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఏకశిలా నగరం ఒంటిమిట్ట రామాలయంలో శ్రావణ శనివారం నాడు ఇతర రాష్ట్రాల నుంచి కూడా వచ్చి వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చి జైశ్రీరామ్ నామస్మరణతో వారి భక్తిని చాటుకున్నారు. అంతేకాకుండా శ్రావణమాసం కావున ప్రతి శనివారం తండోపతండాలుగా భక్తులు పాల్గొంటున్నారు అంతేకాకుండా పురాతన పుణ్యక్షేత్రంలోని శిల్పాల సౌందర్యాన్ని తిలకించి భక్తులు పులకించి పోతున్నారు పురాతన పుణ్యక్షేత్రమైన శ్రీ కోదండ రామాలయం టిటిడి లో లీనమైన తర్వాత ఎంతో అభివృద్ధి చెందిందని భక్తులు టీటీడీని కొనియాడుతున్నారు.

## పార్థివ దేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే అరవ శ్రీధర్

**రైల్వేకోడూరు రూరల్ మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు పట్టణంలో జోగినేని ఆదినారాయణ భౌతిక కాయానికి నివాళులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్ అర్పించారు. స్థానిక పట్టణం శాంతినగర్ టౌన్ కు చెందిన జోగినేని ఆదినారాయణమరణించారని తెలుసుకొని వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ అర్పించారు.అనంతరంవారికుటుంబసభ్యులనుపరామర్శించారు ఈ కార్యక్రమంలోపిసిఎన్‌బ్రదర్స్‌తోపాటుకూటమినాయుకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆర్టీసీ బస్సులు పీలేరు పట్టణం గుండా నడపాలి

**పీలేరు మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణం గుండా ఆర్టీసీ బస్సులు నడపాలి అని నేడు ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల. అమృత్ తేజ , జిల్లా అధ్యక్షులు సాయి సంపత్ ఆధ్వర్యంలో పీలేరు ఆర్టీసీ డిపో కార్యాలయం ముందు నిరసన తెలిపారు. తదుపరి అసిస్టెంట్ డిపో మేనేజర్ ధనుంజయులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా అమృత్ తేజ మాట్లాడుతూ పీలేరు పట్టణంలో రైల్వే ఓవర్ బ్రిడ్జ్ పనులను సాకు చూపుతూ ఆర్టీసీ బస్సులు పట్టణ మధ్య గుండా నడపడం లేదు అని అన్నారు. దీనివల్ల రోజూ పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే అనేక మంది విద్యార్థులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అని తెలియజేశారు. మదనపల్లి మార్గం నుంచి పీలేరుకు వచ్చే బస్సులు హైవే గుండా నేరుగా ఆర్టీసీ బస్టాండ్కు వెళ్లిపోవడం వల్ల పట్టణానికి నేరుగా బస్సు సౌకర్యం లేకుండా పోయింది. దీనివల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల,



ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు బస్టాండ్ వరకు వెళ్లి, అక్కడి నుంచి మళ్లీ నడుచుకుంటూ లేదా ఆటోలను తీసుకుని విద్యాసంస్థలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.ఆర్టీసీ బస్సులు పట్టణంలోకి మునుపటిలానే వస్తే, విద్యార్థులు కళాశాలల సమీపంలోనే దిగే అవకాశం ఉంటుంది. ఇది వారికి సమయాన్ని, ఖర్చును ఆదా చేస్తుంది తెలిపారు.అలాగే పీలేరు పట్టణంలో ముఖ్యమైన ప్రభుత్వ కార్యాలయాలు ఎమ్మార్వో కార్యాలయం, పోలీస్ స్టేషన్, కోర్టు,రిజిస్టర్ కార్యాలయం ,ఎంపీడీవో కార్యాలయం , హౌసింగ్ కార్యాలయం,మండలవిద్యాశాఖ అధికారి కార్యాలయం మొదలైనవి పట్టణంలోనే ఉన్నాయి. ప్రస్తుతం బస్టాండ్ వద్ద బస్సులు ఆగుతున్నందున ప్రజలు పని కోసం ఈ కార్యాలయాలకు వెళ్లాలంటే తప్పనిసరిగా ఆటోలను ఆశ్రయించాల్సి వస్తోంది. ఇది వారికి ఆర్థికభారంగా మారుతోందన్నారు. పట్టణంలో ఆర్టీసీ బస్సు సేవలను తిరిగి పునరుద్ధరిస్తేవిద్యార్థులు, ప్రజలు, ఉద్యోగులు అందరికీ ఎంతో ఉపశమనంగా ఉంటుంది. పూర్వంలాగా బస్సులుపట్టణంగుండాతిరగడంఅవసరం. కావున, పీలేరు పట్టణంలో ఆర్టీసీ బస్సు మార్గాలను తక్షణం పునరుద్ధరించి ప్రజలకు, విద్యార్థులకు సౌకర్యం కల్పించవలసిందిగా ఎన్.ఎస్.యూ.ఐ విద్యార్థి సంఘం తరఫున కోరుతున్నాము అని అన్నారు. లేనిపక్షంలో భవిష్యత్తులో శాంతియుతంగా నిరసన కార్యక్రమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోనందకిషోర్,వాసు, నీరజ్, లికిత్ గురు, రామ్, గోకుల్, లక్ష్మణ్, షానవాజ్, ఉస్మాన్, రకీబ్, షబీర్, ఆఫాన్, చరణ్ తేజ పాల్గొన్నారు.

# రైల్వేకోడూరులో రాష్ట్రస్థాయి అండర్-19 బేస్బాల్ పోటీలు ప్రారంభం

**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలం కే. బుడుగుంట పల్లి పంచాయతీలోని ప్రభుత్వ ఉన్నత కళాశాల మైదానంలో ఎస్.జి.ఎఫ్. ఏపీ సెక్రటరీ భానుమూర్తి రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని 13 జిల్లాల అండర్-19 బాలబాలికల బేస్బాల్ పోటీలను శనివారం ప్రారంభించారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేసి ఆంధ్ర రాష్ట్రం నుండి అంతర్ రాష్ట్ర స్థాయి బేస్బాల్ 25 జట్టులో ఆడే అవకాశం దక్కుతుందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ యశోదర, తాసిల్దార్ అమర్నాథ్, సీఐ హేమ సుందర్ రావు, ఎంఈఓ సుందర్ బాబు, సర్పంచ్ దార్ల చంద్రశేఖర్, హెడ్మాస్టర్ ఉమా శంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# విద్యార్థులు దేశభక్తి,జాతీయ భావాలని పెంపొందించుకోవాలి

**– టిడిపి సీనియర్ నేత సుకుమార్ బాబు సూచనలు**



**మదనపల్లె రూరల్,మేజర్‌న్యూస్ :** విద్యార్థులు చిన్నతనం నుండే దేశభక్తి,జాతీయభావాన్ని పెంపొందించుకోవాలని టిడిపి సీనియర్ నేత,విశ్రాంత విజిలెన్స్ డీఎస్పీ సుకుమార్ బాబు విద్యార్థులకు సూచించారు.పుంగనూరు పట్టణం ,ఆంజ నేయ స్వామి గుడి వీధిలో గల ఎస్.ఎం.ఆర్ ట్యుటోరియల్స్ నందు జరిగిన జాతీయ బాలల దినోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఇందులోభాగంగాకేక్‌కట్‌చేసి పిల్లలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సుకుమార్ బాబు మాట్లాడుతూ భారతదేశ తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతిని ప్రతి ఏడాది బాలల దినోత్సవంగా జరుపుకుంటామన్నారు.మాజీ ప్రధానికి చిన్నారులు అంటే ఎంతో ఇష్టమని,దీంతో ఆయనను చాచాజీ అని పిలుచుకుంటా మన్నారు.విద్యార్థులు చిన్నతనం నుండే విద్యతోపాటు దేశభక్తిని పెంచుకొని స్వాతంత్ర సమరయోధులు,జాతీయ నాయకుల గురించి తెలుసుకోవాల న్నారు.ఎస్.ఎం.ఆర్ ట్యుటోరియల్స్ హెచ్.ఎం రేష్మా విద్యార్థులను సన్మార్గంలోనడిపించడంలోప్రత్యేకశ్రద్ధ చూపిస్తున్నారన్నారనిప్రశంసించారు.విద్యార్థులకు విద్యతోపాటు సామాజిక స్పృహ,మంచి అలవాట్లను నేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# మైనార్టీ సంక్షేమానికి కృషి చేస్తా

- రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ కార్యదర్శిగా సుంకేసుల రఫీ
- నమ్మకాన్ని నిలబెట్టుకుంటా
- మైనార్టీ లతో పాటు వైసీపీ బలోపేతానికి కృషి చేస్తా



**ఓబులవారిపల్లి, మేజర్‌న్యూస్:** ఓబులవారిపల్లి మండల పరిధిలోని చెన్న రాజు పోడు గ్రామానికి చెందిన సుంకేసుల రఫీ వైసీపీ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు తాడేపల్లి కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా రఫీ మాట్లాడుతూ తనకిచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తానని, మైనార్టీ సంక్షేమానికి కృషి చేస్తానని, తనను రాష్ట్ర మైనార్టీ కార్యదర్శిగా నియమించినందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కి, రాష్ట్ర మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కి, రాజంపేట పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిధున్ రెడ్డి కి, అన్నమయ్య జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి కి, కోడూరు మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు కి రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు వి ఖాదర్ భాషాకి కృతజ్ఞతలు తెలిపారు.

**2029 గెలుపే లక్ష్యంగా పనిచేస్తాం :** రాబోయే 2029 ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని, మైనార్టీల సమస్యలను పరిష్కరించేలా, వారి తరుపున పోరాడేలా చర్యలు తీసుకుంటామని, వైయస్సార్సీపి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా వారి భద్రతా, బాధ్యత గుర్తించి ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ తమకు ఇచ్చిన అవకాశాన్ని 100 శాతం నెరవేరుస్తానని, అలాగే వైఎస్ఆర్సిపి పార్టీకి రానున్న స్థానిక మరియు సార్వత్రిక ఎన్నికలలో గొప్ప విజయం సాధించిన తన వంతు కృషిని నిర్వహిస్తానని ఆయన తెలియజేశారు.



Yuvajana Sramika Rythu Congress Party

తాడేపల్లి
తేది: 14.11.2025

పత్రికా ప్రకటన

పార్టీ అధ్యక్షులు శ్రీ వై.యస్. జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు, "అన్నమయ్య జిల్లాకు చెందిన దిగువ పేర్కొన్న వారిని వివిధ హోదాలలో" నియమించడమైనది.

ANNAMAYYA DISTRICT

STATE AFFILIATED WING COMMITTEES

| S.No. | Designation | Name | Constituency |
|---|---|---|---|
| 1 | State Minority Cell Secretary | Sunkesula Rafi | Koduru |
| 2 | State Doctors Wing General Secretary | A.V. Subba Reddy | Madanapalle |
| 3 | State Doctors Wing Joint Secretary | Peddamallu Sivaprasad Reddy | Rajampeta |
| 4 | State SC Cell General Secretary | Chakalipalli Chinna Yallappa | Pileru |
| 5 | State SC Cell General Secretary | Lingam Lakshmikar | Koduru |
| 6 | State IT Wing Joint Secretary | Erravagari Suresh Reddy | Thamballapalle |

DISTRICT AFFILIATED WING COMMITTEES

| S.No. | Designation | Name | Constituency |
|---|---|---|---|
| 1 | District Minority Cell Secretary | Shaik Niyaz | Rayachoti |
| 2 | District SC Cell Secretary | Jalla Anil Kumar | Rayachoti |

CONSTITUENCY ARTISAN CELL PRESIDENTS

| S.No. | Designation | Name | Constituency |
|---|---|---|---|
| 1 | Constituency Artisan Cell President | Shaik Basha | Madanapalli |

\- పార్టీ కేంద్ర కార్యాలయం

#47, Bharatha Matha Road, Tadepalli, Guntur District, Andhra Pradesh – 522501.
Phone: 08645 295551, Fax: 08645 295553, www.ysrcongress.com, Email ID: centralofficeysrcp@gmail.com

# ఆదివాసుల ఆరాధ్య దైవం భగవాన్ బీర్సా ముండా

**వీరబల్లి మేజర్ న్యూస్ :** ఆదివాసీల ఆరాధ్యదైవం భగవాన్ బిర్సా ముండా అని, గిరిజనుల సంక్షేమం కోసం దేశ స్వాతంత్రం కోసం పోరాటం చేసిన మహా వ్యక్తి అని బిజెపి మండల అధ్యక్షుడు అనంతరాజు అన్నారు. శనివారం మండలంలోని బిర్సా ముండా. వారి 150 వ జయంతిని పురస్కరించుకొని శిఖారుపాళెం జయంతి ఘనంగా జరుపుకున్నారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధిదిగా రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామ జగదీష్ స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూపట్టుమని పాతికేళ్ళు లేకపోయినా ఆంగ్లేయులపై పిడికిలి బిగి



ంచిన ఆయన ధైర్యసాహసాలు గుర్తు చేసుకొంటూ భారత ప్రభుత్వం నవంబరు 25 న జన్ జాతీయ గౌరవ దివస్ ప్రకటించడం జరిగింది. జన్ జాతీయ గౌరవ దివస్ కేవలం ఒక రోజు వేడుక కాదు ఆదివాసి సమాజాల సమగ్ర అభివృద్ధి కి దోహదపడే ఒక భాద్యతగా ఉండాలని సంకల్పించి ప్రధానమంత్రి వారి సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా చెప్తున్నారు. మండల అధ్యక్షుడు అనంతరాజు మాట్లాడుతూ ఆదీవాసీలలో పోరాట భావాలను రగిలించిన తొలి వ్యక్తి స్వయం పాలన నినాదం సమర శంఖం పూరించిన మొట్టమొదట వ్యక్తి ఆయన స్ఫూర్తి తీసుకుని మనము అందరమూ ఆయన అడుగు జాడలలో నడవాలని తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సభ్యుడు రాచ రాయుడు నరేంద్ర గౌడ్ రాజంపేట ఐటీ సెల్ కో కన్వీనర్ మహేష్ రాజు, బాలాజీ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శులు ఉపాధ్యక్షులు సీనియర్ నాయకులు గ్రామ ప్రజలు మహిళలు పాల్గొన్నారు

# బంగ్లా మిట్టలో రచ్చబండ కార్యక్రమంలో సంతకాల సేకరణ



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** రైల్వే కోడూరు మండలంలోని బంగ్లామిట్ట ఎస్టీ కాలనీలో మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశానుసారం మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా శనివారం బోజ్జవారిపల్లి గ్రామ పంచాయతీ బంగ్లా మిట్ట ఎస్టీ కాలనీ నందు ఉప సర్పంచ్ సిద్దు రాయల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రచ్చబండ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికారం ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కోరముట్ల శ్రీనివాసులు హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామిరెడ్డి ధ్వజ రెడ్డి, ఉప సర్పంచ్ శివ సాయి, జెడ్పీటీసీ పాలెం కోట రత్నమ్మ , స్థానిక నాయకులు పురుషోత్తం, బత్తలసుబ్రహ్మణ్యం,పాలెంకోట చంద్ర,స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ నందా బాల,మాజీ వ్యవసాయ సలహా మండలి మండల చైర్మన్ మాదినేని వెంకట్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజు సర్పంచ్హరికృష్ణరెడ్డి,ఎంపీటీసీలు, గని రౌఫ్, బండారుమల్లికార్జున,పుష్పలత,మహేష్ రెడ్డి, షఫీ, జిల్లా యూత్ సెక్రటరీ డమ్ము రఘ, నియోజకవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలు నారాయణమ్మ,డీవీ రమణ,సిద్దయ్య,గౌసియా,తదితరులు పాల్గొన్నారు.



# రాయలసీమ ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయండి

– అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సలీం బాషా – భవన నిర్మాణ కార్మికులచే గోడపత్రిక ఆవిష్కరణ



**బి.కొత్తకోట,మేజర్న్యూస్:** నెల్లూరు జిల్లాల్లో నవంబర్ 30వ తేదీన భవన నిర్మాణ కార్మికులు నిర్వహించబోయే రాయలసీమ ప్రాంతీయ సదస్సును జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ అన్నమయ్య జిల్లా కార్యదర్శి ఎస్.సలీం బాషా,ఏఐటియుసి తంబళ్లపల్లి నియోజకవర్గం అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం బి.కొత్తకోట పట్టణంలో పిటిఎం రోడ్డ నందు ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్ యూనియన్అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ప్రాంతీయ సదస్సు పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సలీం బాషా మాట్లడుతూ భవనిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను కార్మికులకి అందేవిధంగా ఇతర రాష్ట్రాల మాదిరిగా మన రాష్ట్రంలో కూడా సంక్షేమ పథకాలు అమలు చేయాలని,పెండింగులో ఉన్న 46000 క్లయిమ్స్ రిలీజ్ చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికుల పనిముట్లు లేబర్ ఆఫీసులోతుప్పు పట్టిపోతున్నాయని,ఆ పనిముట్లన్నీ ఎవరైతే రిజిస్ట్రేషన్ అయిన కార్మికులు ఉన్నారో వారికిఅందజేయాలనికోరారు. భవన నిర్మాణ కార్మికులు కుటుంబ పోషణ భారం కావడంతో చాలా దుర్భరజీవితంగడుపుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల ఇంటి స్థలాలను మంజూరు చేయాలని,సంక్షేమ బోర్డు వెంటనే పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేశారు. నవంబర్ 30 తారీఖున జరగబోయే రాయలసీమ, నెల్లూరు జిల్లా సదస్సులో భవిష్యత్ కార్యక్రమం రూపొందిస్తామని ఈ కార్యక్రమానికి భవన నిర్మాణ కార్మికులందరూ ఈనెల 30 తేదీన ఆదివారం ఉదయం 10 గంటలకు కడపలో జరిగే సదస్సులో భవన నిర్మాణ కార్మిక సంఘాలన్ని పాల్గొని విజయవంతంచేయాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీబి.కొత్తకోటమండలవర్కింగ్ ప్రెసిడెంట్ కె.బాలకృష్ణ,కార్పెంటర్ యూనియన్ ట్రెజరర్ గఫూర్,తాపీ మేస్త్రి వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కృష్ణమూర్తి,టూవీలర్మెకానిక్యూనియన్ అధ్యక్షులు మొహమ్మద్,మాలిక్,భవన నిర్మాణ కార్మిక సంఘాలనాయకులుకే.శ్రీనివాసులు,షబీర్, ప్రసాద్, చంద్ర, ఖలీల్,వరదరాజులు,ఒలిబా,రెడ్డి బాషా, వెంకటస్వామి బాబాజాన్,నాగరాజు పాల్గొన్నారు.

# కొత్తకోడూరులో అంగరంగ వైభవంగా శివలింగం నందీశ్వరుడు నాగ ప్రతిష్ట



**రైల్వేకోడూరు మేజర్న్యూస్ :** మండలంలోని రైల్వే కోడూరు పట్టణంలోని కొత్త కోడూరులో కార్తీక పుణ్య మాసం శనివారం రోజు నూతనంగా నిర్మించిన పీఠంపై శివలింగం, నందీశ్వరుడు నాగ ప్రతిమల ప్రతిష్ట అంగరంగ వైభవంగా జరిగింది . కొత్త రామాలయ సమీపంలో నూతనంగా శివ లింగం నాగ ప్రతిష్ట కార్యక్రమం తిరుమల తిరుపతి దేవస్థానం పురోహితుల ఆధ్వర్యంలో స్థానికులు దాతల సహకారంతో చేయించిన శివ లింగం నాగ ప్రతిమలను తీసుకొచ్చి కలశ స్థాపన, హోమం , అభిషేకం, ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం నిర్వహించి ఘనంగా ప్రతిష్టించారు ఈ కార్యక్రమానికి కొత్త కోడూరు వాసులు పాల్గొని శివనామస్మరణతో కార్తీక మాసంలో వైభవంగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కొత్త యువకులు సుబ్రమణ్యం ఆచారి, సాయి ,సుదర్శన్ రెడ్డి, రామకృష్ణ, లక్ష్మీనారాయణ, శివరాజు, శివరాం, కార్తీక్, రమణ స్థానికులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక పూజలు పాల్గొన్నారు.



# విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో లెర్న్ ఫ్లూ క్యాంపస్ డ్రైవ్

– 23 మంది ఎంబిఏ విద్యార్థులకు ఉద్యోగాలు



**కురబలకోట,మేజర్న్యూస్ :** అంగళ్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం లెర్న్ ఫ్లూ ఆధ్వర్యంలో క్యాంపస్ డ్రైవ్ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా రమణా రెడ్డి మాట్లాడుతూ కళాశాలకు టాప్ కంపెనీలు వస్తాయని వాటికి ధీటుగా ఇంటర్వ్యూస్‌లో తమ నైపుణ్యాలను చక్కగా ఉపయోగించుకొని అధిక ప్యాకేజి స్థాయికి ఎదగాలని ఇంకా ఇలాంటి కంపెనీలు ఎన్నో వస్తాయని తెలిపారు. ఆఫ్ లైన్ అప్టిట్యూడ్,గ్రూప్ డిస్కషనులో 42 మంది ఎంపిక చేసి ఫైనల్ రౌండ్ పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా 23 మందిని ఎంపిక చేశారు. అధిక ప్యాకేజీ 6 లక్షల నుండి 10 లక్షల వరకు ఉంటుందని,ఎంపికైన విద్యార్థులు బిజినెస్ డెవలప్మెంట్ ఎగ్జిక్యూటివ్స్‌గా ఉంటారని తెలిపారు. విశ్వం గ్రూప్స్ చైర్మన్ ఎం.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో గ్రామీణస్థాయి నుండి వచ్చిన విద్యార్థులు ఇలాంటి ఉన్నత స్థాయిలో జరిగే ఉద్యోగ నియామకాలు ద్వారా విద్యార్థులు తమ జీవితాలకు పూలబాటలు వేసుకోవచ్చని,విశ్వం కాలేజీలో క్యాంపస్ ఇంటర్వ్యూస్ ప్రతి సంవత్సరం జరుపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.రమణా రెడ్డి,హెచ్ఓడీ డాక్టర్ జి.ఎల్.మీనాజ్,డీన్స్,ఎంబిఏ ప్లేస్ మెంట్ కో – ఆర్డినేటర్ ఎన్. శోభా రాణి,అధ్యాపకులుమరియు ఎంబిఏ ఫైనల్ ఇయర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# జగనన్న కాలనీలో మౌలిక వసతులు కల్పించాలి



**గాలివీడు,మేజర్న్యూస్ :** అరవీడు గ్రామ పరిధిలోని జగనన్న కాలనీ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం,వ్యవసాయ కార్మిక సంఘం నేతలు డిమాండ్ చేశారు. శనివారం రాత్రి వారు కాలనీని సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి పోతగాళ్ల శ్రీనివాసులు మాట్లాడుతూ గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం సుమారు 100 కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించినప్పటికీ, అవసరమైన మౌలిక వసతులు అందించకపోవడంతో పేదలు ఇళ్ల నిర్మాణంలో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం కాలనీలో రహదారి, వీధి దీపాలు, సిమెంటు రోడ్లు,మంచినీటిసదుపాయంలేకప్రజలుతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీ చుట్టూ పంట పొలాలు,చెట్ల వల్ల విషపురుగుల బెడద పెరిగిందని,తాగునీటి కోసం ట్యాంకర్ నీటికి రూ.1000 చెల్లించే దుస్థితి నెలకొన్నట్లు తెలిపారు. కనీసం బస్సు స్టేజ్ కూడా లేక ప్రయాణం కష్టసాధ్యమైందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కాలనీలో మౌలిక వసతులు కల్పించి, ఉచితంగా తాగునీటిని సరఫరా చేసే చర్యలు తీసుకోవాలని సిపిఎం నేతలు డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజా సంఘాలఆధ్వర్యంలోఆందోళనలుచేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మండెం సుధీర్కుమార్, గాలివీడు మండల నేతలు సి.వీరభద్ర, పి.వెంకటరమణ,పాల్గొన్నారు.

# బంగాళాఖాతంలో అల్పపీడనం రాష్ట్రంలో వర్షాభావ సూచనలు

**రైల్వేకోడూరు రూరల్ మేజర్న్యూస్ :** బంగాళాఖాతంలో ఏర్పడనున్న అల్పపీడనం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని ప్రకటించింది. నవంబర్ 17, 18 తేదీల్లో రాష్ట్రంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది. వాతావరణ శాఖ అధికారుల అంచనా ప్రకారం నవంబర్ 17న ఆగ్నేయ బంగాళాఖాతంలో కొత్త అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఇది వేగంగా బలపడి వాయుగుండంగా మారే సూచనలు ఉన్నాయని, దీని ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు పడతాయని తెలిపారు. ముఖ్యంగా ఉత్తర ఆంధ్ర, కోస్తా జిల్లాలు, రాయలసీమలోని ఉమ్మడి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు నమోదయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. వర్షాలతో పాటు తీర ప్రాంతాల్లో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని అధికారులు పేర్కొన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

■ ప్రకృతిని కాపాడుకుంటే ప్రకృతికి మనకు రెట్టింపు లాభాన్ని అందిస్తుంది ■ జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** ప్రకృతిని కాపాడుకుంటే ప్రకృతికి మనకు రెట్టింపు లాభాన్ని అందిస్తుందని మనందరం ప్రకృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారంరాయచోటి నియోజకవర్గం లక్కిరెడ్డిపల్లి లోజరిగినస్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంఎంతోప్రతిష్టాత్మకంగా స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని ప్రతినెల మూడో శనివారం నిర్వహిస్తోందనినవంబర్మాసం మూడో శనివారం రోజు వ్యక్తిగత మరియు సమాజ పరిశుభ్రత అనే ఇతివృత్తంతో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించు కుంటున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛత పైన ప్రత్యేక దృష్టి సారిస్తున్నదని పిల్లల నుండి పెద్దవారి వరకు స్వచ్ఛతను మన జీవితంలో భాగం చేయాలని ఉద్దేశంతో వ్యక్తిగత పరిశుభ్రత మరియు సమాజ పరిశుభ్రతపాటించే విధంగా ప్లాస్టిక్ విని యోగాన్ని తగ్గించడం, పర్యా వరణాన్ని కాపాడడం, చెట్లు నాటే కార్యక్రమం ఇలా చాలా కార్యక్ర మాలు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. ప్రజలందరూ ముఖ్యంగా పిల్లలు కార్తీకమాసంలో వన భోజనాలు, వనమహోత్సవాలు నిర్వహించిన తర్వాత ప్లాస్టిక్ వనం కలుషితం చేస్తోందని, మిగిలి పోయినభోజనాలను పడవేసి పర్యావరణానికి కలుషితం చేస్తుంటారని,ఈ విషయంలో విద్యార్థులుతమకుటుంబాలకు, స్నేహితులకు అవగాహనకల్పించాలని సూచించారు. అదే విధంగా బహిరంగంగాఉంచినపదార్థాలు తిను బండాటాలను తినడం వల్ల అనేక అనారోగ్య సమస్యలు





వస్తాయని వీటికి దూరంగా ఉండాలని విద్యార్థిని విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఆడ పిల్లలలో నెలసరి ప్రక్రియలలో జరిగే ఇబ్బందులను, ఆహార అలవాట్ల గురించి ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు తెలియజేస్తారని అన్నారు. విద్యార్థులు భోజనం తినే ముందు చేతులు శుభ్రం చేసే సందర్భంలో సిక్స్-స్టెప్స్ విధానాన్ని కలెక్టర్కి ప్రదర్శించారు. ముం దుగా కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి వైయస్సార్ సర్కిల్ వరకు నిర్వహించిన ర్యాలీని కలెక్టర్ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వైయస్సార్ సర్కిల్ వద్దమానవహారంఆకారంలో నిలబడి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డిపిఓ రాధమ్మ,మండల తాసిల్దార్ క్రాంతి కుమార్, ఎంపీడివో రెడ్డయ్య, డిప్యూటీ ఎంపీడీఓ ఉషారాణి, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు ఉద్యోగులు ,విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

- ధ్వజస్తంభం, విగ్రహ ప్రతిష్ట
- మూడు రోజులపాటు పూజలు
- అన్నదాన కార్యక్రమాలు



**సంబేపల్లి మేజర్ న్యూస్ :** నారాయణరెడ్డి పల్లి గ్రామం ముద్దినేని వాండ్ల పల్లెలో నూతనంగా నిర్మించిన సీతారామ ఆలయంలో వేద పండితుల మంత్రోచ్చారణలతో బ్యాండ్ మేళాలమధ్యసీతారాముల కల్యాణాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. మూడు రోజులపాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బ్యాండ్ మేళాలతో సీతారాములను గ్రామంలో మెరవణి నిర్వహించికాయకర్పూరంతో పూజలు నిర్వహించారు.మూడు రోజుల పాటు ఆలయంలో యాగశాల ప్రవేశం, గణపతి పూజ అంకురార్పణ, గణపతి హెూమం, స్వామివారికి అభిషేకం, ఆదివాస హెూమములు, మూల మంత్ర హెూమములు, దీక్ష హెూమము, శాంతి పాష్టిక కహెూమము, గర్త పూజ తదితర పూజలు నిర్వహించారు. చివరి రోజైన శనివారం సీతారాముల విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తంభారోహణ, సీతారాముల కల్యాణాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామంలోమూడు రోజులపాటు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. విశేషంగా భక్తులు పాల్గొని మూడు రోజులపాటు కార్యక్రమాన్ని దిగ్విజయంగా పూర్తి చేసినట్లు ఆలయ నిర్వహకులు తెలిపారు.



# అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల అక్రమాలపై చర్యలు తీసుకోండి

ఫీజుల ఆర్థిక దోపిడీపై విద్యార్థులకు అండగా ఉంటానని చమర్తి జగన్ మోహన్ రాజు భరోసా



**రాజంపేట,మేజర్ న్యూస్ :** విద్యార్థుల ఫీజు రియంబర్స్మెంట్ లో మోసం చేసిన అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని ఇంజనీరింగ్ విద్యార్థులు రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజుకు వినతిపత్రం అందజేశారు.ఫీజు రియంబర్స్మెంట్ కు సంబంధం లేకుండా విద్యార్థులంతా కళాశాల యాజమాన్యానికి ఫీజులు చెల్లించారని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఫీజు రియంబర్స్మెంట్ కళాశాల యాజమాన్యంకే చెల్లించడమైనదని, కానీ యాజమాన్యం తమ విద్యా సస్థలో పనిచేసే ఒక వ్యక్తి చేసిన మోసాన్ని తెలివిగా కప్పిపుచ్చుకునేందుకు విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయంబర్స్మెంట్ నిధులను కాజేసి సగం మాత్రమే వారి అకౌంట్లో వేశారని, ఇది ముమ్మాటికీ విద్యార్థులను మోసం చేయడమేనని చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేసారు. రాజంపేట పట్టణంలోని తన క్యాంపు కార్యాలయం నందు టిఎన్ఎస్ఎఫ్ - ఎస్ఎఫ్ఐ - పిడిఎస్యూ విద్యార్థి సంఘం నాయకులతో కలిసి ఏఐటిఎస్ విద్యార్థులు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజుకి వినతిపత్రం అందజేశారు.అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల 2021-2025 బ్యాచ్ కు చెందిన క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ పేరుతో ఒక్కొక్క విద్యార్థి దగ్గర 15,000 రూపాయలను లను కళాశాల యాజమాన్యం తీసుకున్నదని విద్యార్థులు నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు దగ్గర ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ విద్యార్థులకు అండగా ఉంటానని,మంత్రి నారా లోకేష్ దృష్టికి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా కల్పించారు.

# ఓటమి ముగింపు కాదు...గెలుపుకు నాంది

■ క్రీడలలో అవకాశాలు బేష్ ■ అట్టహాసంగా రైల్వే కోడూరులో బేస్బాల్ రాష్ట్ర స్థాయి పోటీలు ■ హాజరైన 13 జిల్లాల అండర్ 19 ఎస్జిఎఫ్ జట్లు
■ తొలిరోజు హెూరాహెూరి ■ రాష్ట్ర స్థాయి పోటీలకు వేదికగా నిలిచిన రైల్వే కోడూరు ■ వ్యాయామ ఉపాధ్యాయులకు ఘన సన్మానం





**రైల్వేకోడూరు,మేజర్ న్యూస్:** క్రీడలతో అవకాశాలు భేష్ గా ఉన్నాయని ఎస్ జి ఎఫ్ స్టేట్ సెక్రటరీ భానుమూర్తి రాజు తెలియజేశారు.శనివారం అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి 69వ ఎస్జీఎఫ్ అండర్ 19 బేస్ బాల్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడా సంబరానికి రాష్ట్ర నలువైపుల నుండి 13 జిల్లాల క్రీడా కారులుహాజరయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్జీఎఫ్ రాష్ట్ర సెక్రటరీ భానుమూర్తి రాజు, స్థానిక అధికారులు హాజరయ్యారు. ముందుగా క్రీడాకారుల నుండి గౌరవ వందనం అతిధులకు అందించారు. అనంతరం ముఖ్య అతిధులు మాట్లాడుతూ క్రీడలలో బంగారు భవిష్యత్తు ఉందని, క్రమశిక్షణతో పాటు మంచి శిక్షణ పొందితే దేశానికి ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కుతుందని, గ్రామీణ ప్రాంతాల నుంచి అనేకమంది క్రీడాకారులు తయారై ఇటీవల జరిగిన మహిళల వరల్డ్ కప్ సాధించిన జట్టులో సభ్యులయ్యారని, అదే స్ఫూర్తితో కచ్చితంగా కష్టపడే ప్రతి క్రీడాకారుడు గొప్ప స్థాయికి చేరుకుంటారని, రాష్ట్రస్థాయి పోటీలకు వేదికైనా రైల్వే కోడూరు ప్రాంతంలో ఎంతో మది గొప్ప క్రీడాకారులు తయారయ్యానని, ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న బేస్ బాల్ పోటీలలో ప్రతి ఒక్కరూ మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో మంచి గుర్తింపు పొందాలని వారు ఆకాంక్షించారు. ఓటమి ఎప్పుడు ముగింపు కాదని భవిష్యత్తు గెలుపుకి పునాది అని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.వ్యాయామ ఉపాధ్యాయులకు ఘన సన్మానం : ఎన్నో ఏళ్లుగా ఎంతో మంది క్రీడాకారులను తయారు చేసి ఇటీవల పదవి విరమణ పొందిన సుబ్బరాజు మరియు శారదా దేవి లను కే జి ఎఫ్ కడప జిల్లా అండర్ 19 సెక్రెటరీ చంద్రమోహన్ రాజు ఆధ్వర్యంలో వ్యాయామ ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. అలాగే రాష్ట్ర సెక్రటరీ బాను మూర్తి రాజును కూడా ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎన్నో క్రీడ సంబరాల్లో పాలుపంచుకొనిఎన్నో క్రీడా సంబరాలు నిర్వహించామని, తాము వ్యాయామ ఉపాధ్యాయులుగా పదవీ విరమణ పొందిన తమ తుది శ్వాస వరకు క్రీడలకు సంపూర్ణ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. అలాగే ఎక్కడ ఏ క్రీడ సంబరం జరిగిన తమ వంతు సహకారం ఉంటుందని, క్రీడాకారులను తయారు చేయడంలోనూ వారినిక్రమశిక్షణగా నడుచుకోవడం లోనూ , భవిష్యత్తులో ఓటమినుండిగెలుపుఎలాసాధించాలో తెలియ జేయడం లోనూవ్యాయామ ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, అందుకే ప్రతి వ్యాయామ ఉపాధ్యాయునికి ప్రతి క్రీడాకారులు రుణపడి ఉండాలని వారు తెలియజేశారు.

